# నవతరం

హైదరాబాద్ | మంగళవారం, జనవరి 27, 2026 | సంపుటి:11 | సంచిక :268 | పేజీలు: 8 | వెల : రూ.5




## బస్సును ఆపి ప్రాణాలు కాపాడాడు

**ఛాతీలో నొప్పి వచ్చినా బాధ్యతను మరిచిపోలేదు**

**ప్రయాణికులను సురక్షితంగా దింపిన డ్రైవర్**

**ఆస్పత్రికి వెళ్తుండగా గుండెపోటుతో మృతి**

# గణతంత్ర దినోత్సవంలో ప్రోటోకాల్ గాలికి?

## ఊట్లపల్లి పంచాయతీలో 'గణతంత్ర' వేడుకలపై వివాదం!

**పంచాయతీలో అధికారిణి అత్యుత్సాహం**

**సర్పంచ్ సత్యం లక్ష్మి కుమారికి తప్పని అవమానం**

**పాలకవర్గాన్ని విస్మరించిన సెక్రటరీ తీరుపై నిరసన**

**సెక్రటరీ తీరుపై సర్పంచ్, పాలకవర్గం ఆగ్రహం**




అశ్వారావుపేట (నవతరం ఖమ్మం భద్రాద్రి జిల్లా ప్రతినిధి): దేశవ్యాప్తంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అంబరాన్నంటుతుంటే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట మండలం, ఊట్లపల్లి గ్రామ పంచాయతీలో మాత్రం తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా, ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులను విస్మరించి, గ్రామ కార్యదర్శి ఏకపక్షంగా వ్యవహరించడం ఇప్పుడు మండలంలో చర్చనీయాంశంగా మారింది.

**అవమానానికి గురైన ప్రజా ప్రతినిధులు**

గ్రామ పంచాయతీ పరిధిలో జరిగే జాతీయ పండుగలకు సర్పంచ్, ఉప సర్పంచ్ మరియు వార్డు సభ్యులను ఆహ్వానించడం కనీస మర్యాద. అయితే, ఊట్లపల్లి గ్రామ కార్యదర్శి కనీసం ఫోన్ ద్వారా కూడా సమాచారం ఇవ్వకపోవడంపై కొత్తగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్ మరియు పాలక వర్గ సభ్యులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. "గ్రామ ప్రథమ పౌరుడి సమక్షంలో జరగాల్సిన జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి, కనీస సమాచారం లేకపోవడం మమ్మల్ని అవమానించడమే" అని పాలకవర్గ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు.

**సెక్రటరీ బాధ్యత - నిబంధనలు ఏం చెబుతున్నాయి?**

పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం, గ్రామ కార్యదర్శి పాలకవర్గానికి మరియు ప్రభుత్వానికి మధ్య ఒక వారధిలా పనిచేయాలి.

సమన్వయం: గ్రామ సభలు, జాతీయ పండుగలు మరియు అధికారిక కార్యక్రమాల గురించి పాలకవర్గానికి ముందస్తుగా లిఖితపూర్వకంగా లేదా నోటి ద్వారా సమాచారం అందించడం సెక్రటరీ ప్రాథమిక విధి.

గౌరవం: ఎన్నికైన ప్రజాప్రతినిధుల సమక్షంలోనే జెండా ఆవిష్కరణ వంటి కార్యక్రమాలు నిర్వహించాలి. ప్రోటోకాల్ పాటించకపోవడం నియమ నిబంధనల ఉల్లంఘన కిందకే వస్తుంది.

**విచారణకు డిమాండ్**

కొత్తగా బాధ్యతలు చేపట్టిన పాలకవర్గానికి సహకరించాల్సింది పోయి, ఇలాంటి సహాయ నిరాకరణ చేయడం వల్ల గ్రామ అభివృద్ధి కుంటుపడే అవకాశం ఉందని గ్రామస్థులు అభిప్రాయపడుతున్నారు.

**కమ్యూనికేషన్ గ్యాప్:**

పాలకవర్గం మరియు అధికారిణి మధ్య సమన్వయం లోపించడం వల్ల గ్రామ అభివృద్ధి పై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉంది.

**ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం:**

ప్రజా ప్రతినిధులను గౌరవించాల్సిన బాధ్యత అధికారులపై ఉంది, అది ఇక్కడ పూర్తిగా లోపించింది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం గ్రామ పంచాయతీలో ఏ అధికారిక కార్యక్రమం జరిగినా సర్పంచ్ అధ్యక్షత వహించాలి. ప్రజల చేత ఎన్నుకోబడిన మాకు సమాచారం ఇవ్వకుండా జెండా ఎగరవేసే కార్యక్రమాన్ని పక్కన పెట్టడం అంటే ప్రజలను అవమానించడమే అని ఈ సందర్భంగా సర్పంచ్ సత్యం లక్ష్మి కుమారి, ఉపసర్పంచ్, పాలకవర్గం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై మండల ప్రజా పరిషత్ అధికారులు స్పందించి, విధుల్లో నిర్లక్ష్యం వహించిన సదరు కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని సర్పంచ్, ఉప సర్పంచ్ మరియు పాలకవర్గ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు.





## మేడారాన్ని సందర్శించిన న్యూజిలాండ్ మావోరి తెగ ప్రతినిధులు

**గద్దెల ప్రాంగణంలో హాకా నృత్య ప్రదర్శన**

**కళాకారులతో కలిసి నృత్యం చేసిన మంత్రి సీతక్క**

మేడారం, నవతరం: ప్రపంచ ప్రఖ్యాత శ్రీ సమ్మక్కసారలమ్మ మహాజాతర సందర్భంగా సోమవారం న్యూజిలాండ్‌కు చెందిన మావోరి తెగ (మీుశీతీఱ ుతీఱవం) ప్రతినిధులు మేడారాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మేడారం గద్దల ప్రాంగణంలో మావోరి తెగ వారి సంప్రదాయ నృత్యమైన "హాకా" నృత్యాన్ని వారు ప్రదర్శించారు. హాకా నృత్యం అనేది మావోరి తెగలో యుద్ధానికి సిద్ధమయ్యే సమయంలో తమ సైనికుల్లో ఉత్సాహం నింపేందుకు, శత్రువుల్లో భయాన్ని కలిగించే విధంగా చేసే సంప్రదాయ నృత్యంగా ప్రసిద్ధి చెందింది. ఈ నృత్యంలో ముఖభావాలు, శరీర చలనలు అత్యంత

(మిగతా 2వ పేజీలో)





# చెరువుల రక్షణలో హైడ్రా దూకుడు తగ్గదు

**పేదల గృహాలను కూల్చే ఉద్దేశం హైడ్రాకు లేదు**

**పేదలను ముందు పెట్టి కబ్జాలకు పాల్పడే పెద్దలను వదిలిపెట్టమన్న హైడ్రా కమిషనర్**

హైదరాబాద్, నవతరం: చెరువుల పరిరక్షణలో హైడ్రా మరింత దూకుడుగా వ్యవహరిస్తుందని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ చెప్పారు. ఆక్రమణలను అడ్డుకోవటమే కాదు వాటిని ఆరోగ్యకరమైన ప్రాంతాలుగా తీర్చిదిద్దుతామన్నారు. చెరువులు ఇకపై పిల్లలకు యువతకు పెద్దల ఆరోగ్యానికి క్రీడలకు ఆలవాలంగా మారుస్తామని చెప్పారు. పర్యావరణ పరిరక్షణ, చెరువుల అక్రమణుల తొలగింపులు హైడ్రా ఇక ముందు కూడా దూకుడుగానే ముందుకు పోతుందని అన్నారు పేదల ఇళ్లను హైడ్రా కూల్చదని అదే సమయంలో పేదలను ముందు పెట్టి ఆక్రమణలు చేసే పెద్దలను వదిలిపెట్టే సమస్య లేదని హైడ్రా కమిషనర్ ఏ.వి.రంగనాథ్ స్పష్టం చేశారు ఆదివారం. హైదరాబాదులో రెడ్ హిల్స్ లో హరిత చైతన్య కళాక్షేత్రం ఆధ్వర్యంలో నిర్వహించిన సింగరేణి మాజీ ఉద్యోగుల సమ్మేళనంలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరువుల్లో ఆక్రమణలు తొలగింపు ఒకటే తమ లక్ష్యం కాదని విషతుల్యంగా మారిన చెరువులను శుభ్రపరుస్తున్నామని, తద్వారా గుర్రపు డెక్క వంటి చెట్లు మొలవకుండా శుభ్రమైన నీరు చెరువులో ఉండే విధంగా చూస్తున్నామన్నారు. అంతేకాక చెరువుల చుట్టూ ఉన్న ప్రాంతాన్ని వాకింగ్ ట్రాక్లుగా చిన్న పిల్లలు యువత ఆడుకునే క్రీడా మైదానాలుగా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. ఇప్పటికే కొన్ని చెరువులను ఈ విధంగా రూపుదిద్దామని మరికొన్ని చెరువులను త్వరలో చేపడుతున్నామన్నారు . ఇప్పటివరకు హైడ్రా అనేక ఆక్రమణలు తొలగించి వెయ్యి ఎకరాలకు పైగా ప్రభుత్వ ఆస్తులను రక్షించిందని చెప్పారు. ఈ ఏడాది సుమారు 2000 ఎకరాల ఆక్రమణలను తొలగించి రూ . లక్ష కోట్ల ఆస్తులను కాపాడాలని లక్ష్యంతో ఉన్నామన్నారు.తొలగించాలని లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. సింగరేణి మాజీ ఉద్యోగులు ఈ విధంగా హరిత చైతన్య కళాక్షేత్రం పేరుతో పర్యావరణహితానికి తోడ్పడడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఇదే సమావేశంలో పాల్గొన్న కేంద్ర పర్యావరణ అటవీ శాఖ అడ్వైజర్, సీనియర్ సైంటిస్ట్ శ్రీ తరుణ్ కత్తుల మాట్లాడుతూ పర్యావరణానికి హాని కలిగించేదిగా ఉంటే పరిశ్రమలకు గాని గనులు తవ్వడానికి గాని అనుమతులు ఇవ్వడం లేదన్నారు. తీవ్ర వాతావరణ కాలుష్యంతో బాధపడుతున్న విషయాన్ని గుర్తించి ప్రతి ఒక్కరూ కాలుష్య నివారణకు తమ వంతు బాధ్యతగా ముందుకు కదలాలన్నారు. రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డులో సీనియర్ సోషల్ సైంటిస్ట్ శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి జీవి పుట్టిన దగ్గరనుంచి మరణించే వరకు పర్యావరణానికి హాని కలిగించే విధంగానే వ్యవహరిస్తున్నారని ఈ ధోరణి మారాలని ముఖ్యంగా ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణకు చైతన్యవంతులు అవ్వాలని సీనియర్ సిటిజల్లు తమ మనవులకు బిడ్డలకు ఈ విషయంలో మార్గదర్శకంగా

(మిగతా 2వ పేజీలో)



## కగార్‌లో తొలి మిస్సింగ్

స్పెషల్ కరెస్పాండంట్, నవతరం: కుల్వాడి ఘాట్ కొండల మధ్య సెప్టెంబర్ 11 నాడు పోలీసులతో జరిగిన ఎదురుకాల్పుల్లో ఆమె తన సహచరుడితో పాటు చుట్టివేతకు గురైంది. ఆ భీకర కాల్పులలో కేంద్ర కమిటీ సభ్యుడు కామ్రేడ్ మోడెం బాలకృష్ణ (మనోజ్) తో పాటు ప్రతిఘటనలో నేలకొరిగిన పదిమందిలో కామ్రేడ్ పాండు (ప్రమోద్) వున్నాడు. ఆ కాల్పుల మధ్య గాయపడిన కౌసల్య (శారద) తప్పుకుంది. ఆ సందర్భంగా తప్పుకున్న వారికి అదే ఆమె చివరి వీడ్కోలుగా మిగిలింది. వారు కన్నీటి జ్ఞాపకంగా అందిస్తున్న సమాచారమే ఇది. ఆమె కోసం మేమెంతగానో వెతికాం. కానీ ఆమె ఆచూకీ లేదు. ఆ అడవులలో, ఆ కొండల మధ్య ఆ ప్రాంతానికే ఎంత పదేళ్లుగా తనను అంకితం చేసుకున్న కామ్రేడ్ శాశ్వత చిరునామగా ఆ పోరాటాల గడ్డ మిగిలిపోతుంది. అక్కడ సంచరించే ప్రతి ఒక్కరికి ఇక్కడే నేనున్నానంటూ శారద వారిని పలకరిస్తుంది, వారిని అలరిస్తుంది, ఓదారుస్తుంది, చెంత చేరుస్తుంది, చింత తీరుస్తుంది.

**కొత్తకొండ నుండి కంధమాల్ వరకు సాగిన అడుగుల సవ్వడి కామ్రేడ్ కౌసల్య**

ఐదు పదులు దాటిన కామ్రేడ్ కౌసల్య (జూరీ కోవాసీ)అమరత్వం ఆమె గురించి తెలిసిన వారికి దండకారణ్యం, ఒడిశా విప్లవోద్యమ చరిత్ర పుటలలో తీరని వ్యధగా మిగిలి ఒక మిస్సింగ్ కేసుగా నమోదు కానుందా! అదే జరిగితే

(మిగతా 2వ పేజీలో)

# కగార్‌లో తొలి మిస్సింగ్



గత రెండేళ్లుగా అపూర్వ స్థాయిలో కొనసాగుతున్న చుట్టుముట్టి మట్టు పెట్టే దాడుల మధ్య ఇది ఒక తొలి మిస్సింగ్ కేసుగా నమోదు కానుంది. కామ్రేడ్ కౌసల్య తన యవ్వనంలోనే విప్లవోద్యమంలోకి అడుగిడింది. గడిచిరోలీ జిల్లాలో కామ్రేడ్ రాధక్కా మొదటి తరానికి చెందిన విప్లవకారిణి అయితే కౌశల్య రెండవ తరం అనుకోవచ్చు. ఆమె గడచురోలీ జిల్లా ఏటపల్లి తాలూకా కొత్తకొండ గ్రామంలో కోవాసి ఆదివాసీ గోత్రం వారి ఇంట పుట్టిన ముద్దుబిడ్డ. ఆమె తన తోటి యువతులతో కలిసి మహిళా సంఘ కార్యకలాపాలలో చురుకుగా పాల్గొనేది. ఆ యువతులందరినీ ఆశ్చర్యపరుస్తూ సాయుధమైంది. అందుకు ఆమెను కొత్తకొండ గ్రామం ఎంతగానో మోటివేట్ చేసిందని నిస్సందేహంగా చెప్పవచ్చు. గడచురోలీ జిల్లా ఉద్యమ చరిత్రలో ఆ ఊరు ఒక సమశీల పోరాట గ్రామముగా తన పేరును నిలుపుకున్నది. అలాంటి గ్రామం నుంచి సాయుధమైన కౌసల్య కొంతకాలం గడచురోలీ డివిజన్ కసంసూర్ ప్రాంతంలో పనిచేసి పార్టీ అవసరాల రీత్యా మాడ్ భూమికి తరలివెళ్ళింది. మాడ్ కొండలలోని ప్రజలతో మమేకం కావడానికి ఆమె అనేక విధాలుగా ప్రయత్నించి కొద్ది సంవత్సరాలలోనే ఒక కమాండర్ గా అక్కడి ప్రజలలో తన పేరును నిలుపుకుంది. మాడ్ కొండలలోని కుతుల్, కోహ్కామెట్ట, నెల్నార్ మున్నగు ప్రాంతాల ప్రజలకు ఆమె కౌసల్య దీదీగా సుపరిచితం. ఆమె ఊళ్లోకి వెళ్లిందంటే ముఖ్యంగా మహిళలు ఎంతో ప్రేమగా అందించే కోహలా (తృణ ధాన్యాలు), కూహ్కా(పుట్ట గొడుగులు), కర్కా(వెదురు మొలకలు), హీందిపుడి(ఈత గడ్డి మొదట్లో తవ్వి తీస్తారు) అవి ఏవైనా దొప్పల్లో వారు తెచ్చిస్తే నవ్వుతూ తీసుకొని వాటితో కడుపు నింపే కౌసల్య దీదీ శవమైనా దక్కకుండా మాయం కావడం మాయని విషాదం. ఆమె మాడ్ ప్రాంతంలో ఉన్నప్పుడే తనకు బాధ్యుడిగా ఉన్న కామ్రేడ్ పాండన్నతో వివాహం జరిగింది. వారిద్దరి జంట దండకారణ్య జంటలలో ఒక ఆదర్శప్రాయమైన జంటగా పేరు తెచ్చుకుంది. హైదరాబాదులో పుట్టి అక్కడి ఉద్యమంలో భాగమై పార్టీ పిలుపుమేరకు సాయుధమై బస్తరు భూమికి తరలివచ్చిన కామ్రేడ్ పాండు మాడ్ లో దాదాపు రెండు దశాబ్దాల కాలం పనిచేసి 2011లో పార్టీ అవసరాలరీత్యా రాష్ట్ర స్థాయి నాయకుడిగా చత్తీస్గడ్ ఒడిశా సరిహద్దు ప్రాంతానికి తరలివెళ్లి అక్కడి బీబీఎం (బర్గడ్, బొలంగీర్, మహాసముంద్) డివిజన్ లో కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టాడు. 2017 లో ఉద్యమ అవసరాల రీత్యా తూర్పు ఒడిశాలోని కంధమాల్ డివిజన్ వెళ్ళాడు. మాడ్ కొండలలో కమాండర్ గా పనిచేస్తున్న కామ్రేడ్ కౌసల్య తన సహచరుడితో పాటు తాను వెళ్లాలని కాకుండా, అవసరాల రీత్యా వెళ్లడం సరిగా ఉంటుందని భావించి మాడ్ లోనే ఉండిపోయింది. ఆ తర్వాత పార్టీ ఆలోచించి కామ్రేడ్ కౌశల్యను ఒడిశా ఛత్తీస్గడ్ ప్రాంతానికి 2016 లో పంపింది. ఆమె మొదట పశ్చిమ ఒడిశా ఛత్తీస్గఢ్ ప్రాంతంలో పనిచేసినప్పటికీ తర్వాతి క్రమంలో తూర్పు ఒడిశా ప్రాంతంలోని కంధమాల్ కు తరలి వెళ్ళింది. ఆమెను అక్కడి పార్టీ డివిజన్ స్థాయి నాయకత్వంగా ప్రమోట్ చేసింది. ఆ రకంగా కామ్రేడ్ కౌసల్య ఊళ్లో మహిళా సంఘంలో సమరశీల కార్యకర్తగా పనిచేసి అంచెలంచెలుగా ఎదిగి విప్లవోద్యమంలో డివిజన్ స్థాయి నాయకత్వంగా ఎదిగి వచ్చింది. ఆమె బడికి వెళ్లి నాలుగు గోడల మధ్య పలకా బలపం పట్టుకొని చదువుకోలేదు. కానీ విశాల అడవుల మధ్య విస్తారమైన ప్రాంతంలో నివసించే ప్రజలను, సమాజాన్ని చదివింది. ఆమె అక్షరాలను దిద్దుకోలేదు, కానీ వాటి అవసరాన్ని గుర్తించి అక్షర పోరు సాగించి పార్టీ సాహిత్యాన్ని అధ్యయనం చేసింది. ఆమె తన స్థాయిలో ఈ ప్రపంచాన్ని అర్థం చేసుకుంది. ఆమె ప్రజల సమస్యలను పరిష్కరించడం నేర్చుకుంది. తుదివరకు తన జీవిత సహచరుడితో పాటు ఉద్యమమే ఊపిరిగా జీవించిన కామ్రేడ్ కౌసల్య ఒడిశా ప్రాంతంలో శారదగా గుర్తింపు పొందింది.

**కగార్‌లో తొలి మిస్సింగ్**

కుల్హాడి ఘాట్ కొండల మధ్య సెప్టెంబర్ 11 నాడు పోలీసులతో జరిగిన ఎదురుకాల్పుల్లో ఆమె తన సహచరుడితో పాటు చుట్టివేతకు గురైంది. ఆ భీకర కాల్పులలో కేంద్ర కమిటీ సభ్యుడు కామ్రేడ్ మోడెం బాలకృష్ణ (మనోజ్) తో పాటు ప్రతిఘటనలో నేలకొరిగిన పదిమందిలో కామ్రేడ్ పాండు (ప్రమోద్) వున్నాడు. ఆ కాల్పుల మధ్య గాయపడిన కౌసల్య (శారద) తప్పుకుంది. ఆ సందర్భంగా తప్పుకున్న వారికి అదే ఆమె చివరి వీడ్కోలుగా మిగిలింది. వారు కన్నీటి జ్ఞాపకంగా అందిస్తున్న సమాచారమే ఇది. ఆమె కోసం మేమెంతగానో వెతికాం. కానీ ఆమె ఆచూకీ లేదు. ఆ అడవులలో, ఆ కొండల మధ్య ఆ ప్రాంతానికే ఎంత పదేళ్లుగా తనను అంకితం చేసుకున్న కామ్రేడ్ శాశ్వత చిరునామగా ఆ పోరాటాల గడ్డ మిగిలిపోతుంది. అక్కడ సంచరించే ప్రతి ఒక్కరికి ఇక్కడే నేనున్నానంటూ శారద వారిని పలకరిస్తుంది, వారిని అలరిస్తుంది, ఓదారుస్తుంది, చెంత చేరుస్తుంది, చింత తీరుస్తుంది. పరిస్థితులు ఎంతగానో మారిపోతున్నాయి. అనేకమంది సహచరులు నేలకొరిగిపోతున్నారు. ప్రజా పునాది పూర్తిగా కనుమరుగైపోతున్న విషమ పరిస్థితులలో మనం సాయుధంగా నిలబడలేము, మనం మరో రూపంలో ప్రజల మధ్యకు చేరుకోవాలి, ప్రజల మధ్య జీవించాలి అంటూ సాయుధంగా ఇటీవలే బయటకు వచ్చిన కొద్దిమంది అక్కడి కామ్రేడ్స్ కామ్రేడ్స్ కౌసల్య దీదీని తలచుకుంటూ, ఆమె జీవించి ఉంటే మాతోనే వచ్చేదని వారు ఎంతో విశ్వాసంతో బలంగా వ్యక్తపరుస్తున్నారు. కానీ శారద ఇక భౌతికంగా లేదు. ఆమె పార్థివదేహం దక్కలేదు. ఆమే విగతజీవిగా కొత్తకొండకు చేరుకోలేదు. ఆమె ఆ ఛత్తీస్గఢ్ అడవులకు, ఒడిశా కొండలకే శాశ్వతంగా అంకితం అయిపోయింది.

ఔను ఆమె ఇక లేదు. ఆమె సహచరుడు పాండూ లేడు. ఆమె 2024 ప్రారంభం నుండి 2025 సెప్టెంబర్ 11 వరకు ఆ అడవులలో భయంకరమైన చుట్టుముట్టి మట్టు పెట్టే దాడుల మధ్య తీవ్రమైన అనారోగ్య సమస్యలను ఎదుర్కొంది. ఆమె గతంలో ఎంత ఆరోగ్యంగా ఉన్నప్పటికీ వయసు పెరగడంతో అనేక సమస్యలు ఆమెను వెంటాడాయి. దాడుల మధ్య తనకు అవసరమైన సహాయం చేయడానికి కనీసంగా సహకరించే వారు కరువైనప్పుడు తన సహచరుడితో కలిసి బాధలు, కన్నీళ్లు, కడగండ్లు పరస్పరం పంచుకునేవారు. స్థానికంగా కొత్త శక్తులు ఉద్యమం వైపు రాకపోవటమే కాకుండా దండకారణ్యం నుండి ఎవరూ కొత్తగా చేరని పరిస్థితుల్లో వారు అనేక సమస్యల్ని ధ్రుఢంగా ఎదుర్కొన్నారు. విధిలేని పరిస్థితుల్లో ఆమె తిరిగి మాడ్ కొండలలోకి రావాలని, తొలి దాచుకోవాలనీ ఎంతగానో ఆరాటపడింది. కానీ అన్ని దారులు మూసుకున్నాయి. ప్రయాణం ప్రమాదాలతో నిండిపోయింది. మాడ్ కొండల్లోకి చేరినా, అక్కడా అంతకు మించిన దాడులలో తల్లడిల్లితూ పెద్ద ఎత్తున నష్టాలు కొనసాగుతున్నాయి. ఇలాంటి పరిస్థితిలలో తాను మాడ్ కు చేరుకోలేనని ఆమెకు అర్థమైంది. తన జీవన సహచరుడు కూడా చికిత్స కోసం ఎంతకానో ఆరాటపడుతూ చేస్తున్న ప్రతి ప్రయత్నం విఫలమవుతుంటే సరిగా నడవలేక పోతూ రెండు కర్రలతో గెరిల్లా పెరుగు పందెంలో జీవితాన్ని కొనసాగిస్తూ తన జీవన, ఉద్యమ సహచరితో పాటు తాను జీవించాడు. చివరికి వారిరువురూ ఒకే చోట, ఒకే సమయంలో వారు నమ్ముకున్న లక్ష్యానికి అంకితం అయిపోయారు. వారి జీవితాల నుండి మనం గుణపాఠాలను తీసుకుందాం. వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడానికి వారి అనుపమాన త్యాగాల నుండి మనం నూతన శక్తియుక్తులు సంతరించుకుందాం. నూతన శక్తితో ముందుకు సాగుదామన్నారు ఓ అన్వేషి.

# స్వీయశక్తిని ప్రపంచానికి చాటిన భారత్

న్యూఢిల్లీ: భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు రాజధానిలో ఘనంగా జరిగాయి. కర్తవ్య పథ్ వేదికగా జరిగిన పరేడ్‌లో దేశం సాధించిన స్వీయరక్షణ సామర్థ్యం, సైనిక శక్తి ప్రపంచానికి స్పష్టంగా కనబడింది. ముఖ్య అతిథులుగా హాజరైన యూరోపియన్ యూనియన్ నేతల సమక్షంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము గౌరవ వందనం స్వీకరించారు. ఈ వేడుకలకు యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లెయెన్, యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా హాజరయ్యారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, కేంద్ర మంత్రులు, ప్రముఖ రాజకీయ నేతలు, విదేశీ దౌత్యవేత్తలు పాల్గొన్నారు. కర్తవ్య పథ్ అంతటా జాతీయ గౌరవం, దేశభక్తి వాతావరణం వెల్లివిరిసింది. రాష్ట్రపతి భవన్ నుంచి సంప్రదాయ గుర్రపు బగ్గీలో అశ్విక దళంతో కలిసి రాష్ట్రపతి పరేడ్ స్థలానికి చేరుకున్నారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి, సైనిక దళాల గౌరవ వందనం స్వీకరించారు. పరేడ్‌కు లెఫ్టినెంట్ జనరల్ భవనీశ్‌కుమార్ కమాండర్‌గా వ్యవహరించారు. పరేడ్‌లో భారత భూసేన, నౌకాదళం, వైమానిక దళాలు తమ సత్తాను ప్రదర్శించాయి. అర్జున్ ప్రధాన యుద్ధట్యాంకు, టీనైంటీ భీష్మ, ధ్రువ్ హెలికాప్టర్, నాగ్ క్షిపణి వ్యవస్థ, రోబోటిక్ శునకాలు, డ్రైవర్ రహిత వాహనాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తొలిసారిగా రెండు మూపురాలున్న ఒంటెలు, ఝూన్‌స్కార్ పోనీలు పరేడ్‌లో పాల్గొనడం విశేషంగా నిలిచింది. పర్వత ప్రాంతాల్లో విధులు నిర్వహించే ప్రత్యేక స్కౌట్ యూనిట్లు, తీవ్ర హిమపాతాన్ని తట్టుకునే శ్వేత వర్ణ దుస్తుల్లో కవాతు చేశాయి. ఫిరంగి దళాల కోసం ఏర్పాటు చేసిన శక్తిబన్ రెజిమెంట్ కూడా తొలిసారి పరేడ్‌లో పాల్గొంది.

**భైరవ్ దళం, ఆపరేషన్ సిందూర్**

ఇటీవల ఏర్పాటు చేసిన భైరవ్ బెటాలియన్ పరేడ్‌లో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. శీఘ్రంగా స్పందించే, తీవ్ర దాడులను ఎదుర్కొనేలా రూపొందించిన ఈ దళం సామర్థ్యాన్ని ప్రదర్శించింది. ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించిన వ్యూహాలు, ఉగ్రస్థావరాలపై చేపట్టిన చర్యల దృశ్యాలను వీడియో రూపంలో చూపించారు.

**క్షిపణులు, సూర్యాస్త్ర ప్రతాపం**

బ్రహ్మోస్, ఆకాశ్ క్షిపణులతో పాటు మధ్యశ్రేణి గగనతల రక్షణ వ్యవస్థలు, శతఘ్ని ఫిరంగులు, డ్రోన్లను పరేడ్‌లో ప్రదర్శించారు. సూర్యాస్త్ర రాకెట్ లాంచర్ వ్యవస్థ ప్రత్యేకంగా ఆకట్టుకుంది. దేశీయంగా అభివృద్ధి చేసిన ఆయుధ వ్యవస్థలు భారత రక్షణ రంగంలో సాధించిన పురోగతిని చాటాయి.



**మహిళా నాయకత్వానికి గుర్తింపు**

సీఆర్‌పీఎఫ్ కవాతుకు యువ మహిళా అధికారి సిమ్రన్ బాల నాయకత్వం వహించడం గణతంత్ర వేడుకల్లో ప్రత్యేక ఘట్టంగా నిలిచింది. నౌకాదళం, వైమానిక దళ యువ సిబ్బంది కవాతు కూడా ప్రేక్షకులను ఆకట్టుకుంది.

**పరేడ్ థీమ్, గ్యాలరీలు**

ఈ ఏడాది పరేడ్‌కు 'వందే మాతరం' థీమ్‌ను ఎంచుకున్నారు. ప్రేక్షక గ్యాలరీలకు దేశంలోని ప్రధాన నదుల పేర్లు పెట్టారు. బీటింగ్ రిట్రీట్ సందర్భంగా భారతీయ సంప్రదాయ సంగీత వాయిద్యాల పేర్లతో గ్యాలరీలను అలంకరించనున్నారు.

**ఉర్సులా వ్యాఖ్య**

ఈ సందర్భంగా ఉర్సులా వాన్ డెర్ లెయెన్ మాట్లాడుతూ, "విజయవంతమైన భారత్‌తోనే సుస్థిరమైన ప్రపంచం సాధ్యం" అని వ్యాఖ్యానించారు. భారత్‌ఈయూ భాగస్వామ్యం ప్రపంచ స్థిరత్వానికి కీలకమని ఆమె పేర్కొన్నారు.

# మంచు తుపానులో విమాన ప్రమాదం... అమెరికాలో ఏడుగురి మృతి

**అమెరికాలో భారీ మంచు తుపాను**

**టేకాఫ్ సమయంలో కూలిన ప్రైవేట్ జెట్, ఏడుగురి మృతి**

**ఒకరు తీవ్ర గాయాలతో ప్రాణాలతో బయటపడిన వైనం**

**ఘటనపై ఎఫ్ఏఏ, ఎన్‌టీఎస్‌బీ దర్యాప్తు ప్రారంభం**

**ప్రమాదంతో బాంగర్ అంతర్జాతీయ విమానాశ్రయం మూసివేత**

అమెరికాలో ఘోర విమాన ప్రమాదం జరిగింది. మయానే రాష్ట్రంలో భారీ మంచు తుపాను మధ్య ఓ ప్రైవేట్ జెట్ టేకాఫ్ సమయంలో కూలిపోయింది. ఈ దుర్ఘటనలో ఏడుగురు మరణించగా, ఒకరు తీవ్ర గాయాలతో ప్రాణాలతో బయటపడ్డారు. వివరాల్లోకి వెళితే, బాంగర్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి బంబార్డియర్ ఛాలెంజర్ 600 ప్రైవేట్ జెట్ ఆదివారం రాత్రి 7:45 గంటలకు టేకాఫ్ అయింది. విమానంలో ప్రయాణికులు, సిబ్బందితో కలిపి మొత్తం 8 మంది ఉన్నారు. టేకాఫ్ అయిన కొద్ది క్షణాల్లోనే విమానం అదుపుతప్పి తలకిందులుగా పడిపోయింది. వెంటనే పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. టేకాఫ్ క్లియరెన్స్ ఇచ్చిన 45 సెకన్ల తర్వాత "విమానం తలకిందులుగా పడింది" అని ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ రికార్డింగ్‌లో ఓ వాయిస్ వినిపించడం ప్రమాద తీవ్రతను తెలియజేస్తోంది. ప్రమాదం జరిగిన సమయంలో అమెరికా తూర్పు తీరంలో తీవ్రమైన మంచు తుపాను కొనసాగుతోంది. బాంగర్ ప్రాంతంలో ఎడతెరిపి లేకుండా మంచు కురుస్తున్నప్పటికీ, విమానాల రాకపోకలు జరుగుతున్నాయని ఎయిర్‌పోర్ట్ డైరెక్టర్ తెలిపారు. సమాచారం అందిన నిమిషంలోపే సహాయక బృందాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. ఈ ఘటనలో ఏడుగురు మరణించారని, సిబ్బందిలో ఒకరు ప్రాణాలతో బయటపడ్డారని ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ ధృవీకరించింది. నేషనల్ ట్రాన్స్‌పోర్టేషన్ సేఫ్టీ బోర్డ్ రంగంలోకి దిగి దర్యాప్తు ప్రారంభించింది. ప్రమాదానికి గల కారణాలపై పూర్తిస్థాయి దర్యాప్తు తర్వాతే స్పష్టత వస్తుందని అధికారులు తెలిపారు. ప్రమాదం కారణంగా బాంగర్ విమానాశ్రయాన్ని తాత్కాలికంగా మూసివేశారు.




# చెరువుల రక్షణలో హైడ్రా దూకుడు తగ్గదు

నిలవాలని ప్లాస్టిక్ వాడకాన్ని సమూలంగా నిర్మూలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగరేణి సంస్థ మాజీ డైరెక్టర్లు జేవీ దత్తాత్రేయులు ఏ మనోహర్, ఎస్ చంద్రశేఖర్ జీవీ రెడ్డి పాల్గొని ప్రసంగించారు హరిత చైతన్య కళాక్షేత్ర వ్యవస్థాపకులు అధ్యక్షులు గణాశంకర్ పూజారి తమ సంస్థ ఉద్దేశాలను వివరిస్తూ పాటల ద్వారా సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా పర్యావరణ చైతన్యం తీసుకురావడం కోసం కృషి చేస్తున్నామన్నారు అనంతరం జరిగిన సంగీత విభావరి అందరినీ ఎంతగానో ఆకట్టుకుంది.





# మేడారాన్ని సందర్శించిన న్యూజిలాండ్ మావోరి తెగ ప్రతినిధులు

ప్రభావవంతంగా ఉంటాయి. తెలంగాణ న్యూజిలాండ్ సాంస్కృతిక మార్పిడి కార్యక్రమంలో భాగంగా పంచాయతీ రాజ్, స్త్రీశిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ప్రత్యేక చొరవతో మావోరి తెగ ప్రతినిధులు మేడారం మహాజాతరను సందర్శించారు. హాకా నృత్య ప్రదర్శన సందర్భంగా మంత్రి సీతక్క స్వయంగా కళాకారులతో కలిసి నృత్యం చేసి వారి ఉత్సాహాన్ని పెంచారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, ఆదివాసీ సంస్కృతికి దేశ సరిహద్దులు, భాషలు అడ్డుకావని, ప్రపంచంలోని ఎక్కడైనా ఆదివాసీలు అడవి, ప్రకృతి మీదే ఆధారపడి జీవనం సాగిస్తారని అన్నారు. ఆదివాసీ జీవన విధానం, విశ్వాసాలు ప్రపంచవ్యాప్తంగా ఒకే తత్వాన్ని ప్రతిబింబిస్తాయని ఆమె పేర్కొన్నారు. అనంతరం మావోరి తెగ ప్రతినిధులను గద్దెల వద్దకు తీసుకెళ్లి వన దేవతల దర్శనం చేయించారు. సమ్మక్కసారలమ్మ వన దేవతల వైభవం, చరిత్రను మంత్రి సీతక్క స్వయంగా వారికి వివరించారు. ఈ సందర్భంగా బంగారం, వన దేవతల ప్రసాదాన్ని అందజేసి మావోరి తెగ ప్రతినిధులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, ఐటీడీఏ పీవో చిత్రా మిశ్రా, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బస్సును ఆపి ప్రాణాలు కాపాడాడు

**ఛాతీలో నొప్పి వచ్చినా బాధ్యతను మరిచిపోలేదు**

**ప్రయాణికులను సురక్షితంగా దింపిన డ్రైవర్**

**ఆస్పత్రికి వెళ్తుండగా గుండెపోటుతో మృతి**

**కట్టవరపు నాగరాజు త్యాగానికి కన్నీటి నివాళి**

చౌటుప్పల్: హఠాత్తుగా గుండెల్లో మొదలైన నొప్పిడ మృత్యువు తనను చుట్టుముడుతోందన్న భావనడ అయినా బస్సులో ఉన్న ప్రయాణికుల భద్రతే ప్రథమ లక్ష్యంగా మారింది. తన ప్రాణాలకంటే విధి బాధ్యతనే ముందుంచుకున్న ఆ డ్రైవర్ చివరికి ప్రయాణికులను కాపాడిడ తానే ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటన చూసిన వారందరి మనసులను కలిచివేసింది. విజయవాడ సమీపంలోని కామయ్యతోపు ప్రాంతానికి చెందిన కట్టవరపు నాగరాజు (40) విజయవాడ1 డిపోలో డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఆదివారం రాత్రి విజయవాడ నుంచి హైదరాబాద్‌కు గరుడ బస్సులో ప్రయాణికులతో బయలుదేరారు. సోమవారం ఉదయం హైదరాబాద్‌కు చేరుకునే దశలో, చౌటుప్పల్ సమీపంలో బస్సు నడుపుతుండగానే ఆయనకు తీవ్రమైన ఛాతి నొప్పి మొదలైంది. తనకు అస్వస్థతగా ఉన్నప్పటికీ, వెంటనే పరిస్థితిని అంచనా వేసిన నాగరాజు బస్సును రోడ్డు పక్కకు సురక్షితంగా నిలిపారు. ప్రయాణికులకు ఏ ప్రమాదం జరగకుండా అప్రమత్తంగా వ్యవహరించి, వారిని బస్సు నుంచి దిగేలా చేశారు. డ్రైవర్ చేసిన ఆ సాహసం వల్ల బస్సులో ఉన్నవారంతా ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు. తరువాత సహోద్యోగులు, స్థానికులు ఆయనను వెంటనే ఆస్పత్రికి తరలించే ప్రయత్నం చేశారు. అయితే ఆస్పత్రికి తీసుకెళ్లేలోపే నాగరాజు గుండెపోటుతో మృతి చెందారు. విధి నిర్వహణలో ఉన్న సమయంలోనే ప్రాణాలు విడిచిన ఆయన త్యాగం అందరినీ కంటతడి పెట్టించింది. తమ ప్రాణాలను కాపాడిన డ్రైవర్ ఇక లేడన్న విషయం తెలుసుకున్న ప్రయాణికులు తీవ్రంగా భావోద్వేగానికి లోనయ్యారు. "ఆయన సమయస్ఫూర్తి లేకపోతే పరిస్థితి ఏమై ఉండేదో ఊహించలేం" అంటూ పలువురు కన్నీటితో నివాళి అర్పించారు. విధి పట్ల అంకితభావం అంటే ఏమిటో నాగరాజు తన చివరి క్షణాల్లో కూడా నిరూపించారని స్థానికులు పేర్కొన్నారు.

# పాపిడిగూడెంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

## కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పంచాయతీ సర్పంచ్ మొదటి జెండా ఆవిష్కరణ

## ఈ ఆవిష్కరణను నోచుకోని మేజర్ పంచాయతీ కేంద్రం

## ప్రశంసలు కురిపిస్తున్న పాపిడి గూడెం గ్రామ ప్రజలు



నవతరం ( ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట మండలం, ఊట్లపల్లి గ్రామపంచాయతీ పాపిడిగూడెం గ్రామంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. సోమవారం ఉదయం గ్రామ కూడలిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, భారతావని కీర్తిని చాటిచెప్పారు. చిన్న గ్రామంపై పెద్ద మనసుతో ఊట్లపల్లి పంచాయితీ సర్పంచ్ సత్యం లక్ష్మి కుమారి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాపిడిగూడెం వార్డు మెంబర్ ఆళ్ల రాంబాబు, లావణ్య మరియు గ్రామ పెద్దలు మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. సాధారణంగా మేజర్ పంచాయతీ అయిన ఊట్లపల్లి కేంద్రంగానే ప్రధాన కార్యక్రమాలు జరుగుతుంటాయని, కానీ ఈ ఏడాది చిన్న గ్రామమైన తమ పాపిడిగూడెంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించడంపై వారు హర్షం వ్యక్తం చేశారు. అధికారుల మరియు ప్రజాప్రతినిధుల ఈ నిర్ణయం ఎంతో ప్రశంసనీయమని వారు కొనియాడారు.

పాల్గొన్న ముఖ్యులు: ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ ఆళ్ల రాంబాబుతో సహా లావణ్యతో పాటు గ్రామానికి చెందిన పలువురు పెద్దలు, యువకులు మరియు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జెండా ఆవిష్కరణ అనంతరం మిఠాయిలు పంపిణీ చేసి పండుగ వాతావరణంలో వేడుకను ముగించారు. "మా చిన్న గ్రామానికి ప్రాధాన్యతనిచ్చి, ఇక్కడ జెండా ఆవిష్కరణ చేయడం మా గ్రామ ప్రజలందరికీ ఎంతో గర్వకారణంగా ఉంది." గ్రామస్తులు, పాపిడిగూడెం



## హెచ్ సి రమణకు మరో పురస్కారం

విజయనగరం,జనవరి 26: ఆయన మరో విజయం సాధించారు..వన్ టౌన్ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ ఆవు రమణారావు మళ్ళీ రిపబ్లిక్ దినోత్సవ పురస్కారాన్ని అందుకున్నారు. నేర పరిశోధనలో ఎన్నెన్నో జటిలమైన కేసులను చేధించి గతంలో మెడల్స్..సర్టిఫికెట్లు అందుకున్న రమణారావు సోమవారం నాడు కలెక్టర్ సుందరరామి రెడ్డి.. ఎస్పీ దామోదర్ చేతుల మీదుగా గణతంత్ర దినోత్సవ పురస్కారాన్ని అందుకున్నారు. గంజాయి రవాణా.. బులెట్ల చోరీ.. బంగారం చోరీ వంటి కేసులను చేయించడంలో రమణారావు అందె వేసిన చెయ్యి.. తాను గత ఏడాది కూడా గణతంత్ర దినోత్సవ పురస్కారాన్ని అందుకున్నానని.. ఈ పురస్కారాలు తన బాధ్యతను మరింతగా పెంచుతూ ఇంకా అంకితభావంతో విధినిర్వహణ చేసేట్లుగా ప్రోత్సహిస్తున్నాయని పురస్కారం అందుకున్న సందర్భంగా రమణ అన్నారు. తనను పురస్కారానికి ఎంపిక చేసిన ఎస్పీ దామోదర్ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# బొల్లారంలో బాక్స్ క్రికెట్ టోర్నమెంట్

## విజేతలకు వి.వి.ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు వి.వరప్రసాద్ రెడ్డి బహుమతి ప్రధానం




బొల్లారం మున్సిపాలిటీ నవతరం:- బొల్లారం డివిజన్ పరిధిలో గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని స్థానిక వి.వి.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో యువతకు బాక్స్ క్రికెట్ టోర్నమెంట్'ను ఫౌండేషన్ వ్యవస్థాపకులు వరప్రసాద్ రెడ్డి గారి చేతుల మీదుగా ప్రారంభించారు. ముఖ్య అతిధులగా మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి గారు, మాజీ కౌన్సిలర్లు, స్థానిక నాయకులతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి గారు మాట్లాడుతూ... టోర్నమెంట్'లో విజేతగా నిలిచిన మొదటి జట్టుకు ట్రోఫీతో పాటు పది వేల రూపాయలు(10,000/-తీం) మరియి రన్నర్ అప్ జట్టుకు ట్రోఫీ మూడు వేల రూపాయల(3,000/-తీం) నగదు బహుమతులను అందించి అభినందించారు. యువతకు క్రికెట్ పై ఉన్న మక్కువతో ఈ టోర్నీ నిర్వహించడం జరిగిందన్నారు. గెలుపోటములను పక్కనపెట్టి క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొని క్రీడా స్ఫూర్తిని చాటడంపై సంతోషం వ్యక్తం చేశారు. డివిజన్లో క్రీడా ప్రాంగణం అందుబాటులోకి తీసుకువచ్చేలా ప్రభుత్వ పెద్దలతో మాట్లాడతామని క్రీడాకారులకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా క్రీడాకారులు స్థానిక నాయకులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ నర్సింహారాజు గారు, స్థానిక నాయకులు సంపత్ రెడ్డి గారు, శ్రీధర్ రెడ్డి గారు, మాజీ ఎంపీటీసీ కృష్ణంరాజు గారు, వెంకటయ్య గారు, రాజ్ గోపాల్ గారు, యువజన నాయకులు బషీర్ గారు, చంద్రారెడ్డి గారు, చక్రపాణి గారు, పాండు గారు, లక్కన్ సింగ్ గారు, దిగంబర్ గారు, ఇమ్రాన్ గారు, బప్పి గారు, సాయి గారు, నవీన్ గారు, ఆటో యూనియన్ నాయకులు, యువత, క్రీడాకారులు, నిర్వాహకులు పాల్గొన్నారు

# ఢిల్లీ గణతంత్రోత్సవంలో గుమ్మడిదల మహిళా పారిశ్రామికవేత్త

## జాతీయ పరేడ్‌లో పాల్గొని స్థానికులకు గర్వకారణంగా నిలిచిన మౌనిక ఉదయ్ కుమార్



గుమ్మడిదల మున్సిపాలిటీ నవతరం :- దేశ రాజధాని ఢిల్లీలో ఘనంగా నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో సంగరెడ్డి జిల్లా గుమ్మడిదల మున్సిపాలిటీకి చెందిన మహిళా పారిశ్రామికవేత్త, మైత్రి ఫౌండేషన్ చైర్మన్ చెన్నం శెట్టి మౌనిక ఉదయ్ కుమార్ పాల్గొన్నారు. గుమ్మడిదల ప్రాంతానికి చెందిన వ్యక్తి జాతీయ స్థాయి వేడుకల్లో భాగస్వామ్యం కావడం స్థానికంగా విశేషంగా మారింది. రాజధానిలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ పరేడ్‌తో పాటు సైనిక, సాంస్కృతిక కార్యక్రమాలను ఆమె ప్రత్యక్షంగా వీక్షించారు. దేశ ఐక్యత, సమగ్రతను ప్రతిబింబించే వేడుకలు ఆకట్టుకున్నట్లు తెలిపారు. ఈ అనుభవం తనకు అపార గర్వాన్ని, ప్రేరణను అందించిందని వెల్లడించారు. మహిళా సాధికారత, సామాజిక సేవల రంగాల్లో మైత్రి ఫౌండేషన్ ద్వారా చేపడుతున్న కార్యక్రమాలకు ఈ జాతీయ స్థాయి అనుభవం మరింత ఉత్సాహాన్ని ఇస్తుందని పేర్కొన్నారు. ఢిల్లీలో పొందిన అనుభవాలను గుమ్మడిదల ప్రాంత సామాజిక అభివృద్ధికి వినియోగించాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

## అంగరంగ వైభవంగా సాంస్కృతిక కార్యక్రమాలు..

## 77 మీటర్ల జాతీయ జెండాతో మార్చ్ ఫాస్ట్

## 4 లక్షల 40 వేల రూపాయల సొంత నిధులచే నగదు బహుమతులు పంపిణీ..



పటాన్ చెరువు నియోజకవర్గం నవతరం :- డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వ సహకారం..ప్రజల అండదండలతో పటాన్చెరు నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. 77వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని పటాన్చెరు డివిజన్ పరిధిలో ఏర్పాటుచేసిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే జిఎంఆర్ పాల్గొన్నారు. జిహెచ్ఎంసి, మైత్రి మైదానం, ఎంపీడీవో, ఎమ్మార్వో, ముదిరాజ్ భవన్ తో పాటు వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం మైత్రి మైదానంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మినీ ఇండియాగా పేరుందిన పటాన్చెరు నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందిస్తున్నామని తెలిపారు. వివిధ రాష్ట్రాల నుండి ఉపాధి కోసం వచ్చిన ప్రతి ఒక్కరిని కడుపులో పెట్టుకొని చూసుకుంటున్నామని తెలిపారు.. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ లక్ష్యాలను సాధిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా అశ్వాలతో కలిసి 77 మీటర్ల జాతీయ జెండాతో నిర్వహించిన మార్చ్ ఫాస్ట్ అందర్నీ అలరించింది. అనంతరం నియోజకవర్గ పరిధిలోని వివిధ పాఠశాలల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, మార్చ్ ఫాస్ట్ అందరినీ అలరించాయి. వివిధ అంశాల్లో విజేతలుగా నిలిచిన పాఠశాలలకు ప్రథమ బహుమతి 20 వేల రూపాయలు, ద్వితీయ బహుమతి 15 వేల రూపాయలు, తృతీయ బహుమతి 10 వేల రూపాయలు, పోటీలో పాల్గొన్న ప్రతి పాఠశాలకు 5000 రూపాయల చొప్పున 4 లక్షల 40 వేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో పటాన్చెరు కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ జెడ్పిటిసి జైపాల్, మాజీ కార్పొరేటర్ సపానదేవ్, తహసిల్దార్ హరి బాబు, ఎంపీడీవో యాదగిరి, డీఎస్పీ ప్రభాకర్, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ జ్యోతి రెడ్డి, ఎంఈఓలు నాగేశ్వరరావు నాయక్, రాథోడ, సీఐ వినాయక్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, గూడెం మధుసూదన్ రెడ్డి, పట్టణ పుర ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.





# రాజ్యాంగంలో ఫోర్త్ ఎస్టేట్‌కు ఉన్నతస్థానం

## పలాస ప్రోగ్రెసివ్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దేవ విశ్వేశ్వరరావు ( నాని)

పలాస : భారత రాజ్యాంగం నాలుగవ ఎస్టేట్ గా పిలిచే మీడియాకు ఉన్నతమైన స్థానం కల్పించిందని పలాస ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దేవ విశ్వేశ్వరరావు( నాని) తెలిపారు. 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం పలాస లోని స్థానిక ప్రెస్ క్లబ్ వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. రిపబ్లిక్ డే వేడుకలను పురస్కరించుకొని ఆయన మాట్లాడుతూ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం స్వాతంత్ర్యం అనంతరం 1950 జనవరి 26న అమలు అయిందని, ఆ దినాన్ని ప్రతి సంవత్సరం జనవరి 26న గణతంత్ర దినోత్సవం గా ఆచరిస్తున్నామన్నారు. భారత రాజ్యాంగం స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రా తత్వానికి సముచిత స్థానం కల్పించిందని, తద్వారా ఫోర్త్ ఎస్టేట్ గా పిలవబడే మీడియాకు రాజ్యాంగంలో స్వేచ్ఛ స్వాతంత్ర్యాలు సంపూర్తిగా కల్పిం చడం ద్వారా నేడు మీడియా ప్రజా స్పందనను స్వేచ్ఛగా వినిపించ గలుగుతుందన్నారు. విభిన్న కులాలు మతాలు జాతులు కలిగిన భారతదేశం ఇప్పటికీ భిన్నత్వంలో ఏకత్వం కలిగి అభివృద్ధి పథంలో ముందుకు సాగిపోతూ ప్రపంచం లోనే సుస్థిరమైన అతి పెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థగా ఆవిర్భవించడం మన రాజ్యాంగ ఉత్కృష్టతకు అద్దం పడుతుందన్నారు. అయితే ఒక్కొక్కసారి మీడియా స్వేచ్ఛను హరించే నిరంకుశులు లేకపోలేదని, మెజార్టీ ప్రజానీకం ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజల గొంతును వినిపించడమే మీడియా లక్ష్యమని దేవ విశ్వేశ్వరరావు ( నాని) స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ తలగాపు వెంకటరమణ, బందాపు తిరుమల, డొక్కరి కృష్ణారావు, రామారావు, చలపతిరావు, వాసు తదితరులు పాల్గొన్నారు.

## తూచ్.. సజ్జనార్ నోటీసుకు ఆర్ఎస్ ప్రవీణ్ యూటర్న్



హైదరాబాద్, నవతరం: ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ చీఫ్ సజ్జనార్‌ను లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేసిన మాజీ ఐపీఎస్ అధికారి ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ ఇప్పుడు స్వయంగా చిక్కుల్లో పడ్డారు. సజ్జనార్‌పై ఏడు క్రిమినల్ కేసులు ఉన్నాయంటూ వ్యాఖ్యలు చేసిన ఆయన, పోలీసులు నోటీసులు జారీ చేయడంతో ఒక్కసారిగా స్వరం మార్చారు. ఆరోపణలకు సంబంధించి ఎఫ్ఐఆర్‌లతో సహా పూర్తి వివరాలను రెండు రోజుల్లో సమర్పించాలని, లేనిపక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించడంతో ప్రవీణ్ కుమార్ ఆత్మరక్షణలో పడ్డారు. తాను సజ్జనార్‌పై కేసులు ఉన్నాయని అనలేదని, కేవలం నైతికత గురించే మాట్లాడానని ప్రవీణ్ కుమార్ సమర్థించుకునే ప్రయత్నం చేస్తున్నారు. గతంలో తెలంగాణ ఇంటెలిజెన్స్ విభాగంలో పనిచేసిన సజ్జనార్, ఫోన్ ట్యాపింగ్ విచారణకు నేతృత్వం వహించడం సమంజసం కాదని మాత్రమే తన అభిప్రాయాన్ని చెప్పానంటూ కొత్త పల్లవి అందుకున్నారు. అయితే, ప్రెస్ మీట్ పెట్టి మరీ క్రిమినల్ కేసులు ఉన్నాయని నొక్కి చెప్పిన ఆయన, ఇప్పుడు కేవలం పత్రికల్లో వచ్చిన వార్తల ఆధారంగానే మాట్లాడానని చెప్పడం గమనార్హం. మాజీ పోలీస్ అధికారిగా ఉండి, నిరాధారమైన ఆరోపణలతో తోటి అధికారిపై బురద చల్లడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. రాజకీయ ప్రయోజనాల కోసం లేదా ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇతరులను ఇరకాటంలో పెట్టే క్రమంలో సజ్జనార్‌ను టార్గెట్ చేయబోయి ప్రవీణ్ కుమార్ నిండా ఇరుక్కుపోయారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. చట్టం ముందు అందరూ సమానమే అని తెలిసినా, ఆధారాలు లేకుండా క్రిమినల్ ఆరోపణలు చేసి ఇప్పుడు నేను అలా అనలేదు అనడం చెల్లుబాటు కాదని న్యాయ నిపుణులు అంటున్నారు. ఈ వివాదంలో సజ్జనార్ చేతికి ప్రవీణ్ కుమార్ దొరికిపోయినట్లయిందని, నోటీసులకు ఇచ్చే వివరణ సంతృప్తికరంగా లేకపోతే ఆయన మరిన్ని న్యాయపరమైన ఇబ్బందులు ఎదుర్కోవాల్సి రావొచ్చు.



# ఎస్ఐని ఢీకొట్టిన కారు

హైదరాబాద్, నవతరం: రంగారెడ్డి జిల్లా యాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు జరుగుతున్నప్పుడు సంచలన ఘటన చోటు చేసుకుంది. మద్యం మత్తులో ఉన్న డ్రైవర్ నడిపిన కారు సుమారు 100 కి.మీ. వేగంతో దూసుకొచ్చి, తనిఖీలు నిర్వహిస్తున్న సబ్-ఇన్‌స్పెక్టర్ (ూ×) మధును ఢీకొట్టింది. ఎస్ఐ మధు కారును ఆపేందుకు ప్రయత్నించినప్పటికీ, డ్రైవర్ వాహనాన్ని ఆపకుండా ఆయనపైకి దూసుకెళ్లాడు. ఆ ప్రమాదకర స్థితిలో ఎస్ఐ కారు బోనెట్‌పై పడిపోగా, నిందితుడు కారును ఆపకుండా అలాగే సుమారు 400 మీటర్ల దూరం ఈడ్చుకెళ్లాడు. కారు వేగం తగ్గిన వెంటనే ఎస్ఐ మధు చాకచక్యంగా కిందకు దూకి స్వల్ప గాయాలతో ప్రాణాలను కాపాడుకున్నారు. తోటి పోలీసులు వెంటనే స్పందించి ఆయనను సమీప ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. పోలీసులు సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా కారు నంబర్‌ను గుర్తించి, ఇబ్రహీంపట్నం సమీపంలో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు. ప్రాథమిక విచారణలో, నిందితులు మద్యం మత్తులో ఎస్ఐపై హత్యాయత్నం చేసినట్టు తేలింది. వారిపై ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలతో పాటు హత్యాయత్నం వంటి కఠిన కేసులు నమోదు చేశారు.

# ప్రభుత్వ భూములు పరులపాలు

**నకిలీ పత్రాలు, నకిలీ పట్టాలతో కొందరు.. మృతిచెందిన వారి వద్ద కొన్నామంటూ మరికొందరు**
**బందుబలగం చూపించి ఇంకొందరు.. ఇలా ఎందరో..! అందినకాడికి దండుకుంటూ సహకరిస్తున్న అవినీతి అధికారులు**
**మేడ్చల్ కలెక్టర్ మౌనమెందుకు.. చర్యలు తీసుకుంటారా.. లేదా?**










మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా దుండిగల్ మండల పరిధిలోని చర్చి గాగిల్లాపూర్ సర్వే నంబర్ 213, 214 లోని ప్రభుత్వ భూములు హారతి కర్పూరంలా కరిగిపోతున్నాయి. బరితెగించిన భూ కబ్జాదారులు ఖాళీగా ఉన్న స్థలాలను ఎంచుకుని రాత్రుళ్లు, పట్ట పగలు అని తేడా లేకుండా అక్రమ నిర్మాణాలు చేపడుతూ లక్షలు దండుకుంటూ.. కోట్లకు పడగలెత్తుతున్నారు. 80 గజాల ఓపెన్ ప్లాట్ పద్దెనిమిది లక్షల రూపాయలు, అందులో ఒక రూము ఒక బాత్ రూం బౌండరీ వాల్ నిర్మించి ఇస్తే ముప్పై లక్షల రూపాయలు అంటూ ప్రభుత్వ భూమిలో యదేచ్ఛగా రియల్ ఎస్టేట్ మాఫియా నడిపిస్తూ తమ సత్తా చాటుకుంటున్నారు ఇక్కడి భూకబ్జాదారులు. ఒకవేళ వీరు నిర్మించే ఇంటి గురించి స్థానికులు ఎవరయినా ఫిర్యాదు చేస్తే.. మేము అందరినీ చూసుకున్నాం, మమ్మల్ని ఎవరూ కనీసం టచ్ కూడా చేయలేరు అంత కాదంటే తప్పనిసరి పరిస్థితుల్లో ఒక డోరో, కిటికో తీసి వెళ్లిపోతారు రెవెన్యూ అధికారులు, మళ్ళీ నిర్మాణం పూర్తి చేస్తామంటూ అమాయక ప్రజలను మభ్యపెట్టి చర్చి గాగిల్లాపూర్ సర్వే నంబర్ 214 లో భూకబ్జాదారులు ఆడుతున్న ఆటలు వారికి పరోక్షంగా సహకరిస్తున్న కొందరు అవినీతి అధికారులు, కొందరు దళారుల తీరుపై 'నవతరం' తెలుగు దినపత్రిక ప్రత్యేక కథనం మీ ముందుకు...

దుండిగల్ / గ్రేటర్ హైదరాబాద్, నవతరం: మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా దుండిగల్ మండల పరిధిలోని చర్చి గాగిళ్ళపూర్ సర్వే నంబర్ 214 లో పట్టపగలే అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయి. అందుకు పరోక్షంగా రెవెన్యూ అధికారుల అండదండలున్నాయి స్థానిక ప్రజలు విచారం వ్యక్తం చేస్తున్నారు. స్థానికుల వద్ద లావుని పట్టా భూములు కొనుగోలు చేశామని కొందరు, తప్పుడు డాక్యుమెంట్స్, తప్పుడు పట్టా సర్టిఫికెట్స్ తో మరికొందరు మాయ చేస్తూ స్థానిక రెవెన్యూ అధికారులను బురిడీ కొట్టిస్తూ.. పట్టపగలు ఇక్కడి ప్రభుత్వ భూముల్లో పాగా వేసి దర్జాగా అక్రమ నిర్మాణాలు చేపడుతూ లక్షల రూపాయలు అక్రమంగా దండుకుంటున్నారు. ఖాళీ జాగాలకు పట్టాలున్నాయంటూ కిందిస్థాయి రెవెన్యూ సిబ్బందిని సైతం బురిడీ కొట్టిస్తున్నారు. ఒకవేళ అందుకు భిన్నంగా పూర్తి సమాచారం తెలుసుకున్న కావలికారులు అది అక్రమం అని అధికారులకు తెలియజేసినా ఆమ్యామ్యాలకు అలవాటుపడిన కొందరు అవినీతి అధికారులు పాక్షిక కూల్చివేతలు చేసి.. పూర్తిగా చర్యలు తీసుకున్నామంటూ కేవలం ఫోటో షూట్ లకే పరిమితం అవుతున్నారు. తద్వారా, రెచ్చిపోతున్న ఇక్కడి భూకబ్జాదారులు పబ్లిక్ గా తమను ఎవరేమీ చేయలేరు, మాకు రెవెన్యూ అధికారులతో సత్సంబంధాలున్నాయంటూ అమాయకులను మభ్యపెట్టి ఇంకా కొన్ని అక్రమ నిర్మాణాలకు కాంట్రాక్ట్ లు పొందుతున్నారు. అందుకు ప్రత్యక్ష నిదర్శనం బేకరీ సమీపంలో వెలిసిన ఒక కిరాణా షాపు డబ్బా (రేకుల డబ్బా), మదర్సా కు ఎదురుగా గల రోడ్డు చివరన ఒక ముల్లా నిర్మించిన ఇంటి నిర్మాణం, రాహత్ అలీ ఇంటి ముందు వెలిసిన భారీ బేస్మెంట్ అండ్ ప్రహరీ గోడ నిర్మాణం, భారతమ్మ అనే మహిళ పేరుతో లోలోపల నిర్మితమౌతున్న ఇంటి నిర్మాణాలే.... ఇక్కడ ఆశ్చర్యం ఏంటంటే.. ఎవరైతే ఇక్కడి లంచగొండి అధికారులకు ముడుపులు చెల్లించుకోరో.. ఆ పేద ప్రజల గుడిసెలు సైతం నేలమట్టం అవుతాయి, అందుకు కొన్ని వందల సంఖ్యలో ఉదాహరణాలున్నాయి. భూమాఫియా దందా చేసేవారికి మాత్రం సదరు అవినీతి అధికారుల సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయంటున్నారు విషయం తెలిసినవారు. అందుకు ప్రత్యక్ష నిదర్శనం ఇక్కడ వెలిసిన కొన్ని వందల అక్రమ నిర్మాణాలే.. గత పది సంవత్సరాల క్రితం ఇక్కడి ఎన్ని ఇండ్లున్నాయి, ప్రస్తుతం ఎన్ని నిర్మాణాలున్నాయి అని గూగుల్ ఎర్త్ మ్యాప్ చూస్తే ఇట్టే అర్థమౌతుంది. ఆ సాక్ష్యం చాలు దుండిగల్ మండల పరిధి రెవెన్యూ శాఖలో ఎంత అవినీతి జరిగిందో చెప్పటానికి..

### కంపెనీ సంగారెడ్డి జిల్లాలో.. కబ్జా మేడ్చల్ జిల్లాలో

మేడ్చల్ జిల్లా సంగారెడ్డి జిల్లా బోర్డర్ లో ఉన్న ఓ కంపెనీ (SPANSULES PHARMA TECH PVT LTD UNIT 2) నిర్వాహకుడికి ఏం దురాలోచన వచ్చిందో ఏమో గానీ కొన్ని కోట్ల రూపాయల కంపెనీ యజమాని / నిర్వాహకుడు సైతం ఇదే దొడ్డిదారిని ఎంచుకున్నాడు. తనకు ఉన్నదాంట్లో తృప్తిగా ఉండక ప్రభుత్వ భూమిలో అడుగుపెట్టి ఆ కంపునూ ఆస్వాదిస్తున్నాడు. సదరు కంపెనీ పక్క జిల్లాలో ఉంది కదా ఎవరు ఫిర్యాదు చేసినా పక్క జిల్లా పత్రాలు చూపిస్తే సరిపోతుంది, మేడ్చల్ జిల్లా అధికారులు చర్యలు తీసుకోరు అనుకున్నాడో కాబోలు.. తన కంపెనీ కి ఉన్న భూమికంటే ఎక్కువ భూమిని ఆక్రమించి, అందులో వేస్టేజీ డబ్బాలు పడవేసి అదీ.. నాదే.. అంటూ సుమారు అయిదు వందల గజాల ప్రభుత్వ భూమిని ఆక్రమించాడంటూ స్థానిక ప్రజలు మండిపడుతున్నారు. అంతేకాకుండా ఓ కుంటిసాకుతో గత నాలుగు సంవత్సరాల క్రితం రెండున్నర ఫీట్ల గేటును గాగిల్లాపూర్ వైపు ఏర్పాటు చేసుకున్నాడు. అదీ చాలదన్నట్టు ఇంకా బరితెగించి గత కొన్ని రోజుల క్రితం దాని పక్కనే గేట్ నంబర్ టు అంటూ ప్రభుత్వ భూమిలో సిమెంట్ అండ్ కాంక్రీట్ తో రోడ్డు వేసి దానికి మద్దతు తెలుపుతూ మరో పెద్ద గేట్ పర్మనెంట్ గా ఉండేలా ఏర్పాటు చేసుకున్నాడు. అందుకు ప్రత్యక్షంగా, పరోక్షంగా స్థానిక షాడో కౌన్సిలర్ ఒకరు, అవినీతి కి అలవాటు పడ్డ మరికొందరు మద్దతు తెలిపారు. అందుకు పక్కనే ఉన్న అన్నారం నివాసి, అప్పటి వార్డు మెంబర్ శీను కూడా భాగస్వామి అయ్యాడు. ఒక కార్పొరేట్ కంపెనీ.. ప్రభుత్వ భూమి ఆక్రమిస్తుంటే చేతులు ముడుచుకుని కూచున్నారే తప్ప ఎలాంటి చర్యలు తీసుకోలేదు అప్పటి రెవెన్యూ అధికారులు. ఇదంతా కూడా సదరు కంపెనీ (SPANSULES PHARMA TECH PVT LTD UNIT 2) యజమానికి గాగిళ్ళపూర్ కు చెందిన ఓ వ్యక్తి, చర్చి గాగిళ్ళపూర్ కు చెంది ఓ వలసదారుడి నిర్వాకమేనంటున్నారు ఇక్కడి జనం. పేద ప్రజలు కనీసం ఓ గుడిసె వేసుకుంటే ఆఘమేఘాలమీద వచ్చి కూల్చివేతలు చేసి, లాండ్ గ్రాబింగ్ కేసులు నమోదు చేసే రెవెన్యూ అధికారులకు ఇలాంటి భారీ కబ్జాలు కన్పించకపోవడం హాస్యాస్పదం కాదా..? ఇప్పటికైనా




కొన్ని లక్షల రూపాయలు విలువచేసే ప్రభుత్వ భూములు ఆక్రమించి, అందులో ఒక రూము నిర్మించి లోపల ఓ గేటు (GATE 2), బతట మరో గేటు ఏర్పాటు చేసుకుని.. ప్రభుత్వ భూమిలో రోడ్డు వేసుకున్న (SPANSULES PHARMA TECH PVT LTD UNIT 2) స్పాన్సుల్స్ ఫార్మా టెక్ ప్రైవేట్ లిమిటెడ్ యూనిట్ 2 యాజమాన్యం పై చట్టపరమమైన చర్యలు తీసుకుని (గేట్ 2 కూల్చివేసి, ఆక్రమించిన ప్రభుత్వ భూమికి ఫెన్సింగ్ వేసి, అక్రమంగా వేసిన రోడ్డును సైతం తొలగించి) తెలంగాణ స్టేట్ లాండ్ గ్రాబింగ్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేయాలని స్థానిక ప్రజలు సంబంధిత అధికారులను కోరుకుంటున్నారు.

### చట్టానికి ఎవరూ చుట్టం కాదు, చర్యలు తీసుకోవాల్సిందే

స్థానికంగా జరుగుతున్న భూకబ్జాలకు అవినీతి కూపంలో కూరుకుపోతున్న ఇక్కడి రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకుని క్రమశిక్షణలో ఉంచాల్సిన బాధ్యత జిల్లా అధికారులపై ఉంటుంది. కనీసం నెలకొకసారైనా జిల్లా అధికారులు మండలాల వారీగా సమీక్షా సమావేశాలు నిర్వహించి తమ బాధ్యతలు గుర్తుచేసి, క్రమశిక్షణలో ఉంచాల్సిన బాధ్యత స్థానిక ఆర్డీవో, జిల్లా కలెక్టర్లపై ఉన్నా కూడా కనీసం పట్టించుకొకపోవడం ఇవన్నిటికీ కారణం అవుతుంది. ఒక బాధ్యతగల ఉద్యోగంలో ఉంది కూడా అవినీతి సొమ్ముకు అలవాటు పడటం ఎంతటి సిగ్గుచేటని తెలిసినా అదే ఆనవాయితీగా కొందరు సదరు అవినీతి కంపులో మునిగి తేలుతున్నారు. గతంలో ఏమి జరిగినా ఇక్కడి భూకబ్జాలు, ప్రభుత్వ భూముల ఆక్రమణలు, నకిలీ పట్టాల వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి ఇక్కడి ప్రభుత్వ భూముల్లో వెలుస్తున్న అక్రమ నిర్మాణాలు, ఆక్రమనలను నివారించాలని పలువురు అభిప్రాయపడుతున్నారు. అందులో అరవై గజాల వాడైనా, ఆర్ వందల గజాల వాడైనా.. ఎవరైనా చట్టానికి ఎవరూ చుట్టాలు కాదని, పారదర్శకంగా పనిచేయాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారులపై ఉన్నదని నిపుణులు సూచిస్తున్నారు.

---


### బోరు మోటర్ల ప్రారంభోత్సవం : సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి

గుమ్మడిదల మున్సిపాలిటీ నవతరం :- గుమ్మడిదల మున్సిపాలిటీ కేంద్రంలోని రెండు స్మశాన వాటికల్లో సిజిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇటీవల ఏర్పాటు చేసిన నూతన బోరు మోటర్లను ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్మశాన వాటికల్లో నీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలనే ఉద్దేశంతో బోరు మోటర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అంత్యక్రియల సమయంలో ప్రజలు ఎదుర్కొనే ఇబ్బందులను తగ్గించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వెల్లడించారు. సామాజిక అవసరాలను గుర్తించి ముందుకు వచ్చే కార్యక్రమాలకు సిజిఆర్ ట్రస్ట్ ఎప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా గుమ్మడిదల పరిధిలో అవసరమైన అభివృద్ధి, సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు, కుల సంఘాల నాయకులు, పాల్గొన్నారు.

WANTED REPORTERS
నవతరం
తెలుగు దినపత్రిక
జర్నలిస్ట్ కావాలన్న కోరిక ఉందా...
ఐతే నవతరం మీ కోసం
అద్భుతమైన అవకాశం కల్పిస్తుంది.
వివరాలకు : 9618907705
navataramtelugudaily@gmail.com

## అక్రిడిటేషన్ కార్డుల జారీ జీవోలో సవరణలు

అక్రిడిటేషన్ జీవో 252 లో సవరణలు చేస్తూ ప్రభుత్వం జీవో ఆర్టీ. నంబర్ 103 ద్వారా ఉత్తర్వులు జారీ చేసింది. డెస్క్ జర్నలిస్టులకు జారీ చేసే అక్రిడిటేషన్ కార్డుల్లో తప్పనిసరిగా మహిళలకు 33% జారీ చేయాలి. డెస్క్ జర్నలిస్టులకు ఇస్తామన్న మీడియా కార్డుకు బదులు అక్రిడిటేషన్ పేరిట కార్డు జారీ చేయాలి. 2.5 లక్షల సర్క్యులేషన్ పత్రికలకు మండల స్థాయిలో 1.5 లక్షల జనాభా ఉంటే అదనంగా మరొక అక్రిడిటేషన్ కార్డు జారీ చేయాలి. 2.5 లక్షలు ఉన్న పత్రికల్లో స్పోర్ట్స్, కల్చరల్, ఫిలిం విభాగంలో పనిచేసే జర్నలిస్టులకు అదనంగా అక్రిడేషన్ కార్డులు జారీ చేయాలి. 75001 నుంచి 2.5 లక్షల వరకు సర్కులేషన్ గల పత్రికలకు రాష్ట్ర స్థాయిలో స్పోర్ట్స్, కల్చరల్, ఫిలిం విభాగంలో పనిచేసే జర్నలిస్టులకు అదనంగా అక్రిడిటేషన్లు జారీ చేయాలి. ఉర్దూ బిగ్ డైలీ కి బదులు ఉర్దూ దినపత్రికగా మార్పు చేశారు. రాష్ట్ర మీడియా అక్రిడిటేషన్ కమిటీ లో అదనంగా హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ప్రతినిధి ఒకరు, పెద్ద దినపత్రికల్లో పని చేసే ఒక డెస్క్ జర్నలిస్టుకు అవకాశం కల్పించారు.


GOVERNMENT OF TELANGANA
ABSTRACT

Information &Public Relations Department - "The Telangana Media Accreditation Rules, 2025" - Amendments- Orders - Issued.

GENERAL ADMINISTRATION (I&PR) DEPARTMENT

G.O. Rt.No.103 Dated:24.01.2026.
Read the following:-

1. G.O. Ms. No. 252, G.A(I&PR) Dept., dt. 22.12.2025.
2. From the Special Commissioner, Information & Public Relations Department., Lr.No.6677/MR/2026 dt.24.01.2026

*****

ORDER:

The following amendments shall be issued to G.O.Ms.No.252 G.A. (I&PR) Dept., dt.22.12.2025.

AMENDMENTS

1. In Rule 4 under clause (M), the following shall be added, namely:
"(M) Media Managements shall earmark a minimum of thirty-three percent (33%) Women for Desk Journalists, which is mandatory. Priority shall also be given to women journalists under accreditation quota."
2. In the Rules, wherever the expression "Media Card" appears, it shall be read as "Accreditation Card".
3. In the Annexure Schedule -A in the Sl.No.1 under the Print Media category, publications having circulation above 2.5 lakh shall be given one additional accreditation card for the Mandal Having a population above 1.50 lakh.
4. In the Annexure, Schedule-A in the Sl.No.1 under the Print Media category: the following shall be added.
Publications having circulation above 2.5 lakh shall be given one additional accreditation card in each categories of Sports, Culture, and Films "at State Level".
5. In the Annexure, Schedule-A in the Sl.No.2, the following shall be added "Publications having circulation from 75,001 to 2.5 lakh shall be given one additional accreditation card either in Sports / Culture / Filmscategories, "at the state level"
6. In Rule 3, sub-rule (2), clause (d)(a), the expression "Urdu big newspaper" shall be read as "Urdu Daily Newspaper".
7. In Rule 3, sub-rule (2), clause (d), after category (g), in the constitution of the State Media Accreditation Committee (SMAC), the following categories shall be added, namely:
"(h) The Representative of the Press Club, Hyderabad.
(i) The Representative of Desk Journalist from Big Daily Newspaper."
8. The Special Commissioner, I&PR Department, Hyderabad is requested to take further action in the matter, accordingly.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)

CH. PRIYANKA
E.O.SPECIAL SECRETARY TO GOVERNMENT

To
The Special Commissioner,
Information & Public Relations Department,Hyderabad, Telangana
The Chairman, Media Academy of Telangana State,Hyderabad

(PTO)



### ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలు
### సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్

కుత్బుల్లాపూర్, నవతరం: సిపిఐ ఆధ్వర్యంలో నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని వివిధ ప్రాంతాలలో 77వ గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమనికి సిపిఐ నాయకులు పొన్నకంటి దస్తగిరి అధ్యక్షత వహించాగా, సిపిఐ సీనియర్ నాయకులు ఆశీ. యాదయ్య, కోలన్ (లీడర్) నర్సింహా రెడ్డి జాతీయ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. అనంతరం సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్ మాట్లాడుతూ నిజంపేట్ సర్కిల్ పరిధిలోని నిజాంపేట్ డంపింగ్ యర్డు, నిజాంపేట్ వార్డు కార్యాలయం, నిజాంపేట్ రాజధాని స్కూల్ వద్ద 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించడం జరిగిందన్నారు. భారత దేశం ఈ రోజున రాజ్యాంగం అమలు చేసుకున్న సందర్భంగా ఈ రోజు జాతీయ జెండా ఎగరావేస్తాము అన్ని గుర్తుచేశారు. రాజ్యాంగం అమలు చేసుకొని 77 సంవత్సరాలు అయినా ఇప్పడి వరకు అసమానతలు రూపుమాపలేకపోయాము అన్ని వారు అన్నారు. ఇంకా పేదవాడు పేదవారుగానే వున్నారు అన్ని అన్నారు. నిత్య అవసరం ధరలు పెరుగుతున్నాయి, ఉద్యోగాలు లేవు, అవినీతి పెరుగుతుంది, గాలి కాలుష్యం అవుతుంది ఇవి అన్ని అడిగితే జెళ్ళో వేస్తున్నారు. అన్ని అన్నారు. ఇంకో వైపు రాజ్యాంగాన్ని మార్చే పనిలో కొంతమంది వున్నారు అన్ని అన్నారు. కనుక భారత దేశం అసమానతలు పోయి రాజ్యాంగం కాపాడుకునే బాధ్యత భారత దేశ పౌరులుగా ప్రతి ఒకరి పై ఉంది అన్ని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు నందు, చంద్రయ్య, నర్సింహ, లక్ష్మణ్, మోహన్, మోహన్ రెడ్డి,నర్సమ్మ, భాగ్యమ్మ, యాదమ్మ, ఉపేంద్ర, పద్మ, లక్ష్మి, పుష్పమ్మ, తదితరులు పాల్గొన్నారు.

Navataram Telugu Daily Owned and Published by Sirigiri Varadaraju, RNI No: APTEL/2018/76747,
Dr. Narsimlu Yellampally - Bureau Chief, Telangana, 9618907705, email: pressmanbharat@gmail.com, Telangana State
Corporate Office: Plot No. A/9, Phase -1, Alwyn Colony, Kukatpally, Hyderabad - 72, Telangana, India. website: https://navatharam.com